# లవ్ ఇన్‌స్టిట్యూట్

**కారికిషన్**

ఉదయం ఆరుగంటలయింది. సూర్య భగవానుడు వళ్ళు విరుచుకుని డ్యూటీ చెయ్యబోతున్నాడు. పేపర్ బోయ్ విసిరేసిన తెలుగు దినపత్రిక పనసచెట్టు త్రారలోకి దూరి కూర్చుని నన్ను చూసి నవ్వింది. చిరు నవ్వుతో గుడ్ మార్నింగ్ పారేసి, ముద్దుగా తీసుకుని, పేపర్ బోయ్ కట్టిన పురికొసని కిందకి జార్చాను.

పేపరు విదిలించాను. యాక్సిడెంట్ల తాలూకూ, మానభంగాల తలూకూ, నిర్యాణాల పెద్ద కర్మల తాలూకూ, ఆ బంధు మిత్రుల పేర్ల తాలూకూ, కనపడకుండా ఇంట్లోనుంచి వెళ్ళిపోయిన అభాగ్యుల తాలూకూ, ఈ వార్తలు చదువుతుంటే బంగరు మహాపట్టణంలో ఇసక పర్రల్లో పాకుతూ వృద్ధిచెందే నాగజెముడు పొదలు గుర్తొస్తాయి. ఈ నిత్య నూతన దుర్వార్తలతోబాటు పాణిగ్రహణాలూ, గ్రీన్‌కార్డు పెళ్ళి కొడుకుల పెళ్ళి తాపత్రయ వివాహ ప్రకటనలూ నన్ను పలకరిస్తాయి. వాటితోపాటే అమ్మే ఇళ్ళూ, అద్దెకి ఇచ్చే ఇళ్ళ ప్రకటనలూ నవ్వుతూ దర్శనం ఇస్తాయి.

ఇది నిత్యనూతన తతంగమే అయినా ఓ ఇంటి అద్దె ప్రకటన నన్ను ఆకట్టుకున్నది. నాలుగుసార్లు చదివాను. పేపరు పుచ్చుకుని వీధిలోకి వచ్చి గేటుమీద ఇంటి నంబరు చూసి మరోసారి చదివాను. అదే మా ఇల్లు నాకు తెలీకుండ "అద్దెకు ఇవ్వబడును" అనే ప్రకటన ఎవరు ఇచ్చారు???

కాన్వెంట్‌లో ఇంగ్లీష్ మీడియంలో ఫిఫ్త్ స్టాండర్డ్ చదివే మా అమ్మాయి తనూజ కాదు. గవర్నమెంట్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ చేసే మా ఎస్.పి.అజయ్ కాదు. నాకు తెలీకుండా ఎప్పుడయినా చాటుగా సిగరెట్ దమ్ము కొడతాడేమోకాని, ఎడ్వర్టయిజ్‌మెంట్ నాకు తెలీకుండా ఇచ్చే దమ్ము వాడికి లేదు. ఎస్.పి. అంటే సుపుత్రుడు—

ఇక నా అనుమానం మహాసాధ్వి అని నేను పైసా ఖర్చుకాకుండా గర్వించే నా పూర్ణాంగి మీదకి పోయింది. అట్లాగే పేపరు పట్టుకుని, నక్షత్ర నామధేయురాలయిన నా భార్య దగ్గరకు వెళ్ళి. చూపకుంటే, ఆవిడగారు కొబ్బరి పీచుకోసం పెరట్లోకి వెళ్ళింది. నాకోపం కూడా అదే స్థాయిలోకి వెళ్ళి అక్కడ మండు వేసవిలోని నక్షత్ర కార్తె మాదిరి నిప్పులు చెరుగుతున్నది.

"నాపేర ఉన్న నా ఇల్లు నాకు తెలీకుండా అమ్ముతామని ప్రకటన ఇచ్చిన అప్రాచ్యుడు ఎవరు?" ఆవిడ నిస్తుపోయి చేతులు దులుపుకుని పేపరు నా చేతులోనుంచి లాక్కున్నది. ప్రకటన చదివి నా చిరుకోపంమీద చిరునవ్వుని చిలకరించి నా చెంప మీద చిటికవేసి వెళ్ళిపోయింది. ధిక్కారమును సైతునా అనే ట్యూనుకూ, పాటకూ తాటాకులు కట్టినంత ఇన్‌సల్ట్ ఫీలయి, నేనూ వెనకాలే పేపరుతో సహావెళ్ళి, "ఇల్లు అమ్మే ప్రకటన ఇచ్చిన గాడిద ఎవరు?" అన్నాను.

"ఐ స్పెషలిస్ట్" మాట తుంచేసి గ్యాస్ స్టౌ వెలిగించి పాలగిన్నె వుంచింది.

"యూ స్పెషలిస్ట్, డెవిలాఫ్ మై లైఫ్, నా ఇల్లు నువ్వు అమ్మబోతున్నావన్నమాట, ఆల్‌రైట్, నేను వాలంటరీ రిటైర్మెంట్ ఫర్ సంసారానికి అప్లై చేసేస్తాను. నీకు తిక్కకుదిరి అరిటిపండు తొక్కలు తింటూ, సింగిల్ బెడ్ రాగాలు పాడుకుంటూ, గోల్డెన్ కలలు కనాల్సిందే" అన్నాను.

నా నక్షత్ర నామధేయ పూర్ణాంగి ఓ చిరునవ్వును సంధించి, "డియర్ సర్, ఐ స్పెషలిస్ట్‌ని కన్‌సల్ట్ చెయ్యమన్నానుకాని, మిమ్మల్ని మీరే ఇన్‌సల్ట్ చేసుకోవద్దని నా మనవి. ప్రకటన మరోసారి చదివితే సారీ, మేడమ్, అని మీరే అంటారు" అన్నది.

నేను పేపర్లో ప్రకటన మరోసారి చదువుదామని రెపరెప లాడుతున్న పేపర్ని సరి చేస్తుండగానే కాలింగ్ బెల్ మోగింది. పేపర్ని ఆవిడ చేతులో పడేసి వరండాలోకి వచ్చాను.

మూడ పక్కని జంట, పక్కన షుమారు మూడేళ్ళ బాబు. నవ్వు ముఖాలు, చేతిలో పేపరు. "కూర్చోండి" అని సోఫా చూపించాను.. కూర్చున్నారు.

"ఇల్లు అద్దెకివ్వబడును.. ప్రకటన చూశా ఎన్ని గదులు, ఎంత అద్దె, వెజిటేరియన్స్, నేను ఎమ్మే సోషియాలజీ, నా పేరు విమల్ ప్రసాద్, నా భార్య పేరు లీలాప్రసాద్, బియస్సీ హోమ్‌సైన్స్, మా బాబు అజయ్. గవర్నమెంటోద్యోగం కాని, బ్యాంకొద్యోగంకాని లేదు. కొత్తగా సరికొత్త మోడల్‌లో, కొంగ్రొత్త ఈక్వేషన్స్‌తో, ఓ ఇనిస్టిట్యూట్ ప్రారంభించబోతున్నాం, చాలా ఇంటరెస్టింగ్‌గా, సరదాగా వుంటుంది. మీరే చూస్తారు" అన్నాడాయన.

"లైఫ్ ఇనిస్టిట్యూటా" అన్నాను. భార్య భర్తలు ఒకరి ముఖాలొకరు చూసుకుని, నా ముఖాన్ని నవ్వు ముఖాలతో చూశారు.

"కాదు సార్, లవ్ ఇన్‌స్టిట్యూట" అన్నాడతను స్టైలిష్‌గా.

"సారీ సర్, బ్రోతల్ కంపెనీకి ఇల్లు అద్దెకు ఇచ్చేంత దిక్కుమాలిన స్థితిలో లేను"

భార్యా తన బ్యాగ్‌లోనుంచి ఒక ఫోల్డర్ తీసి ఇచ్చింది.

"చదవండి సార్, ప్రాస్పెక్టస్, సబ్జెక్ట్సు ట్యూషన్‌ఫీజ్, అన్ని వివరాలూ ఉన్నాయి. మీకు నచ్చకపోతే మీ ఇష్టం, ఇల్లు మీది, కాని ఎడ్యుకేటెడ్ పర్సన్ మీకు నచ్చకపోతే మీరు మీ భార్యతో కాపరం చేస్తున్నారంటే అది ప్రేమ సెక్స్ అనురాగంతో మేళవించిన సంసారంలాంటిది కాదు" అని ఫోల్డర్‌లో ఒక ఐటమ్ చూపించి "సెక్స్-ప్రేమ పశువాంఛ" అన్నది. నా రక్తం మరగబోతున్నది. మా పూర్ణాంగి మూడు కప్పుల్లో కాఫీ పోసి ట్రేలో తెచ్చి ముగ్గురికీ ఇచ్చింది. రెండో సోఫాలో నా పక్కనే కూర్చున్నది. విషయం చెప్పాను. వాళ్ళా రిపీట్ చేశారు.

ఫోల్డర్ తీసుకుని "రేపు ఉదయం రండి, ఇవాళ ఆలోచించుకుని చెప్తాము. అయిదు గదులు, అందులో ఒక బెడ్‌రూం బాత్ ఎటాచ్‌డు, గాలి, వెల్తురూ, నీళ్ళూ నిప్పులూ అన్నీ వున్నాయి. పొద్దునే చూసుకోండి, అద్దె పన్నెండు వందలు" అన్నది మా నక్షత్ర నామ ధేయురాలు. పోర్షన్ చూసారు. నొచ్చిన ఫేసెస్‌తో.

ఆ ప్రాస్పెక్టస్ చదివి మా ఆవిడ అన్నది. "స్వీటెస్ట్, శ్రీవారూ ఈ రోజుల్లో ఇల్లు అద్దెకు ఇవ్వబడును, అని అడ్వర్టయిజ్ చేసి, ఇల్లు అద్దెకు ఇవ్వటం ఒక స్టేటస్. బ్రహ్మానందంగారు వెళ్ళగానే ఓ యాభైపెంచి రామనాథంగారికి ఇవ్వటం, స్టేటస్ కాదు, అంచేత సదరు ప్రకటన మీకు తెలీకుండా నేనే ఇచ్చాను. పాత అద్దె ఎనిమిది వందలయితే ఈ కొత్త అద్దె పన్నెండు వందలు. ఈ ప్రాస్పెక్టస్ చూసేను. ఈ ఇన్‌స్టిట్యూట్‌లో నాకూ ఒక పార్ట్‌టైం లెక్చరర్ ఉద్యోగం దొరకొచ్చు" అని నా నోటిని స్వీట్‌గానే మూసింది.

ఇల్లు అద్దెకు ఇచ్చాం. వారం రోజుల్లో లవ్ ఇనిస్టిట్యూట్ రూపు రేఖలు తీర్చి దిద్దుకున్నది. రెండు దినపత్రికలలో నాలుగు వార పత్రికల్లో

ఎడ్వర్టయిజ్‌మెంట్లు నెలకాగానే నలభైమంది చేరారు. కోర్సు తొంభై రోజులు. ఆ తరవాత మరో బ్యాచ్. ఈ మొదటి బ్యాచ్‌లో పాతిక మంది మగపిల్లలూ పదిహేను మంది ఆడపిల్లలూ చేరారు. ట్యూషన్ ఫీజునాలుగువందలు. కాషన్ డిపాజిట్ వంద రూపాయలు. లెక్చరర్లు ముగ్గురూ మహిళలు. కరస్పాండెంట్ ఆ భర్త ప్రిన్సిపాల్ ఈ భార్య.

ఇక పాఠాలు ప్రారంభం అయినాయి. ఎందుకయినా మంచిదని నేను నెలరోజులు మెడికల్ లీవ్ పెట్టి ఇంట్లోనే వుంటున్నాను. ఇన్‌స్టిట్యూట్ వర్కింగ్ అవర్స్ ఉదయం 7 నుంచీ 8.30 వరకూ సాయంత్రం 5.30 నుంచీ 7.00 వరకూ.

మయూరీ లవ్ ఇన్‌స్టిట్యూట్

మొదటి పేజీలో మొదటి పాఠం:— లెక్చరర్ చెప్తున్నది—

"[1] ది క్రీమ్ ఆఫ్ సొసైటీ ఈజ్‌ది యూత్ ఆఫ్ ది డే.

[2] లవ్ ఈజ్ స్వీట్ బట్ నాట్ హాట్.

[3] ది స్టైలాఫ్ లవ్ ఈజ్ ది మాగ్నెట్ ఆఫ్ హార్ట్.

[4] లివ్ ఫర్ లవ్, స్ట్రగుల్ ఫర్ లవ్, బట్ నాట్ డిసీవ్ ఫర్ లవ్.

[5] ప్యూర్ లవ్ ఈజ్ ది గోల్డ్‌మైన్ ఆఫ్ ది లైఫ్.

ఈనాటి ప్రేమ ఈ పంచ సూత్రాల మీద ఆధారపడి ఉన్నది. అసలు ప్రేమ అంటే ఏమిటి?

ప్రే

మ

ప్రేరణవలన కలిగిన మమకారము. ఈ ప్రేరణ అనేది మనిషిలో ఎట్లా కలుగుతుంది. దీనికి కారణం భావోద్వేగం. ఈ భావం అనేది సూర్య కిరణాల్లా వేడిగా వుంటుంది. చంద్రునిలా చల్లగా వుంటుంది. దీనిని అనుసరించి వుండేది భావ సముదాయం. వీటికి మూలస్థానం మనస్సు. అంటే ఈ ప్రేరణ కలిగేది మనస్సులో-మనస్సులో ఏర్పడిన ఈ భావ సముదాయం నెమ్మదిగా హృదయస్థానంలో ప్రవేశిస్తుంది.

ఇక మమకారానికి కేంద్రస్థానం హృదయం. ఈ మమకారం ప్రేరణ పంపే సిగ్నల్స్‌ని అందుకుని, తనూ క్షణంలో ముస్తాబై ప్రేరణవల్ల కలిగిన భావ సముదాయంతో జత కడుతుంది. ఈ రెండూ కలిసి శరీరంతో నాట్యం చేస్తాయి. ఆ నాట్య భంగిమను బట్టి ప్రేమ తన తత్వాన్ని ప్రకటింప చేస్తుంది. ఇదొక సిద్ధాంతం, సైకాలజీ. దీంట్లో కొన్ని ఈక్వేషన్స్, ప్రాబ్లమ్స్ వున్నాయి.

ప్రేమ - ప్రేమ - ఇష్టత.

ప్రేమ - ఇష్టత - కోరిక.

ప్రేమ - కోరిక - కలయిక.

కోరిక - అయిష్టత - రేప్.

ప్రేమ - ప్రేమ - భగ్నహృదయం.

ప్రేమ - ఇష్టత - అభావం, విరక్తి.

ఇష్టత - ప్రేమ - పిరికితనం.



ప్రేమ ప్రేమ - దృఢ నిర్ణయం.
ప్రేమ - ఇష్టత కోరిక - పెళ్ళి.
ప్రేమ - కోరిక - ఇష్టత - పెద్దవాళ్ల ఇష్టం.
ప్రేమ - భయం - ఇష్టత - ప్రేమలేఖలు.
ప్రేమ - ఇష్టత - భయం - భగ్నప్రేమ.

స్థూలంగా ఈ ఈక్వేషన్స్ పరిధిలోనే ప్రేమ పోరాటం జరుగుతుంది. అని అందరివైపూ నవ్వు ముఖంతో చూసిందావిడ—

సరళ అనే ఒకమ్మాయి లేచి నిల్చుని "మేడమ్ లవ్ ఈజ్ బ్లైండ్, బట్ నైబర్స్ ఆర్ నాట్, అన్నారు కదా దానికి ఈక్వేషన్" అన్నది.

"ప్రేమ గుడ్డిది కాని పక్కవాళ్ళు అంటే వారిని చూస్తున్నవాళ్ళు గడ్డివాళ్ళు కాదు అని అర్థం. ఆ ఇంగ్లీషు సామెత పుట్టి కొన్ని వందల సంవత్సరాలు అయింది. ఆనాటి సామాజిక పరిస్థితులు వేరు. నిరక్షరాస్యత ఆ రోజుల్లో ఎక్కువ. ప్రేమ కేవలంగా నమ్మకం మీదనే ఆధారపడి వుండేది. ఆ నమ్మకంలో గౌరవం వున్నది. ఈనాటి నమ్మకంలో వాంఛదే అగ్రస్థానం. ఈనాటి యువతీ యువకులు గుడ్డిగా నమ్మి ప్రేమించుకోవడం చాలా పొరబాటు.

ఒక ఈక్వేషన్ తీసుకుందాం.
ప్రేమ - ప్రేమ - ఇష్టత.
ప్రేమ - ఇష్టం - కోరిక.
ప్రేమ - కోరిక - కలయిక.

ఈ ఈక్వేషన్స్ మొదటిగ్రూపుకుసంబంధించినవి.

ఎ బ్యూటిఫుల్ గరల్ ఈజ్ వర్త్ సీయింగ్. ఎ హ్యాండ్‌సం యంగ్ పర్సన్ ఈజ్ వర్త్ సీయింగ్ అంటే అందమైన అమ్మాయి, అబ్బాయి చూడతగినవారు. నిజమే చూస్తాం కాని తొలి చూపులోనే ప్రేమించుకున్నాం అనటం సినిమా టెక్నిక్ కాని నిజ జీవితంలో అట్లా అనుకోవడం చాలా పొరబాటు. అంటే ఆ పరస్పరం చూసుకోవటం అనేది ఇష్టతగాని దానికి ప్రేమ అని పేరు పెట్టకూడదు. ప్రేమ అనేపదం "ఎక్స్" లాంటిది. ఆ వర్గీకరణలో తీసుకుని ప్రాబ్లమ్ సాల్వ్ చేస్తే మోసపోయాం అనే బాధ వుండదు.

ఈ ప్రేమకు ఇష్టతను కలపటంతోనే కోరిక కలుగుతుంది. కోరిక అంటే సెక్స్ అనుకోవడం చాలా తప్పు. ఈ రెండో స్టేజిలో కోరిక ఏర్పడినప్పుడు అబ్బాయిని గురించి అమ్మాయి, అమ్మాయిని గురించి అబ్బాయి తెల్సుకోవాలి. అంటే బయోడేటా వివరాలు సేకరించాలి. ఇద్దరూ పలకరించుకుని మాట్లాడుకోడానికి ఇది అవకాశం. ఈ బయోడేటా వివరాలతో సంతృప్తి పడటంలో ఏమాత్రం తొందర పాటు పనికిరాదు. ఆడపిల్ల ఎప్పుడూ ఫెయిర్ సెక్స్ అనేది సర్వత్రా యదార్థం. అందుచేత ఆడపిల్ల భావాలు కూడా చాలా మందిలో చాలా ఫెయిర్‌గానే వుంటాయి. మనస్సులో కల్మషం లేకుండా మాట్లాడేస్తారు. ఇది ప్రకృతి ఇచ్చిన వరం. కాని మగవారి భావాలు అంత స్వచ్ఛంగా కూడా వుండవు. వారిలో మాసి కోరికలు ఎక్కువ. ఈ స్వభావం కూడా మగవారికి ప్రకృతి ఇచ్చిన వరం కాదు స్వభావం. ఈ స్వభావాన్ని వరంమీద ప్రయోగించాలనుకుంటారు. ఇక్కడే ఆడపిల్లలు

# చరమ గీతాలు



(మృత్యుముఖంలో ఉన్న మనిషికి జీవితాన్ని గురించిన భ్రాంతులు చాలావరకు పటాపంచలయిపోతాయి. ఆయా వ్యక్తుల సంస్కారాన్ని అనుసరించి కొంతలో కొంతయినా జీవిత నగ్న సత్యం కళ్ళకు కడుతుంది. ఇంక కొన్ని గంటలకు పరమ పదిస్తారనగా రవీంద్ర కవి ఒక 'మృత్యు గీతం' అల్లి ప్రక్కనున్న వారికి చెప్పి వ్రాయించారట.

అలాగే మే 31న కన్ను మూసిన శతాధిక తెలుగు చలన చిత్ర రచయిత శ్రీ సముద్రాల జూనియర్ సుమారు ఒక ఏడాదిపాటు కేన్సర్ వ్యాధితో తీసుకుని, ఇంక మృత్యువు నిశ్చయమని తెలిసిన దశలో తుదిసారి కన్ను మూయడానికి 3,4 రోజుల ముందు, ఒక వంక శారీరకంగా యమయాతన అనుభవిస్తూనే, మరోవంక తన అభ్యాస బలంతో అందమైన గీతాలల్లి ప్రక్కనున్న తన శ్రీమతికి చెప్పి వ్రాయించారు. వాటిలో ఈ క్రిందివి కొన్ని!)

**1**

ఉంచదలచిన ఉంచుకో!— వల
దంచు తలచిన కొనిపోరా!

కొంచెమైన ఉపయోగింతుననీ, నీ
రాజసమున కించుకైన వర్తించుదుననీ
నమ్మకముంటే //ఉంచ//

దూరమై, నీ దయకీ బ్రదుకే భారమై
బరువై, ఎడతెగనీ కన్నీరై— నీరై
బ్రదికించెదవో— యోచించుకో
వేగమే నిశ్చయించుకో! //ఉంచ//

**2**

ఎంత మోసపోతినమ్మా— నే
నెంత మోసపోతినమ్మా!
ఎన్నో తెలుసని అనుకునీ— తుదకు
ఏమీ తెలియని వాడనని తెలిసి ... //ఎంత//

కావలసినవా రందరూ
కలరూ నా కన్నుల ఎదుటే
కానీ నను గమనించే దెవరు? ... //ఎంత//

ఆలకించువా రెవ్వరూ లేరు
పలుకరించువా రసలే లేరు
మాయాజన్మం, మాయాకాపురం
మమతలు నిజమని నమ్మి,
పొరబడి ... //ఎంత//

నాతికి మగడూ, మాంగల్యం
నలుగురిలో తిరుగుట కొరకే
ఆంతర్యములో బిడ్డల మనసు
ఆస్తుల కొరకే—ఈ నిజమెరుగక... //ఎంత//

మాయా సంసారపు బంధం
అవసరాలు తీరే వరకే
ఆపై ఎవరికి వారే
అని తెలియక ... ... //ఎంత//

**3**

రామా! నెరనమ్మితిరా
రక్షకుడవు నీవేనని— సీతారామా!

జలజల రాలే అశ్రువులు కనియైనా
జాలి కలుగదా నను కనరావా?
జగతీపతి బిరుదు నిలుపుకోవా?... //రామా!//

జాలము చేసిన ఎంతో కాలము
తాళలేదు మెయి — త్రాణము లేదు
తలపరా — నీ చేయి కలుపరా! ...//రామా!//

**4**

రామా! రామా! సీతారామా!
రాజారామా! రాజ లలామా!

జయ జయ రామా! జగదభిరామా!
జనన మరణ ఘనతాప విరామా!
జనక వాక్య పరిపాలక రామా!
జనక సుతా మానస కామా! ...
//రామా!రామా!//

నమ్మిన నీకడ మొరవిడిన
నా మాటే నీకు వినరాదే
ఏమి సేతురా రఘురామా!
ఎంతకాలమిటు వేగనురా? //కదలవు//

సేకరణ, సమర్పణ: శ్రీమాన్

జాగ్రత్తగా మసులుకోవాలి" అన్నదావిడ.

ఆ లెక్చర్ వింటూ కూర్చున్నాను. మగ పిల్లలు అలజడి చేస్తున్నారు. వాళ్ళల్లో వాళ్ళు చర్చించుకుని అందులో ఒకబ్బాయి అన్నాడు.

"మేడమ్‌గారూ, ఆడపిల్లలు భావాలు ఫెయిర్‌గా వుంటాయి, అది ప్రకృతి ఇచ్చిన వరం అన్నారు. మగవారికి మానసిక కోరికలు ఎక్కువ - ఇది ప్రకృతి ఇచ్చిన స్వభావం అన్నారు. భారమయిన స్వభావం అయినా ప్రకృతి ఇచ్చిందే కనక మగవారిలో ఆ భావాలు కలగడం మగవాడి తప్పుకాదు."

మేడమ్ నవ్వు వినిపించింది. మగపిల్లలు ఇంకా రెచ్చిపోతారేమో ననుకుని నేను కాస్త భయపడ్డాను. "మిస్టర్ రామం, వరానికీ, కోరికకూ చాలా తేడా వున్నది. వరానికీ, శాపానికీ ఇంకా తేడా వున్నది. వరం అనేది కన్‌స్ట్రక్టివ్ పాలసీ, శాపం అనేది డిస్ట్రక్టివ్ పాలసీ స్వభావమనేది ఛేంజిబుల్ పాలసీ. అంటే తమకు అనుకూలంగా మార్చుకునేది స్వభావం. నీ సంశయం తీరిందనుకుంటాను" అన్నదావిడ. ఎవ్వరూ మాట్లడ లేదు.

నా స్వభావాన్ని బట్టి నాలో ఏర్పడ్డ సంశయం తీరలేదు—

"ఇక రెండో గ్రూప్‌కి వద్దాం. ఈ స్థాయికి రావాలంటే యువత మానసికంగా సంసిద్ధంగా వుండాలి.

కోరిక - అయిష్టత - రేప్.

ప్రేమ - ప్రేమ - భగ్న హృదయం.

ప్రేమ - ఇష్టత - అభావం, విరక్తి.

మనం వార్తాపత్రికల్లో రేప్ విషయాన్ని చదువుతూ వుంటాం. స్వభావం మీద కొన్ని సంశయాలు ఇందాక కొంచం చర్చించుకున్నాం. స్థూలంగా చెప్పాలంటే ఒక పరాయి పురుషుడు, ఒక పర స్త్రీని, ఆమె ఇష్టంలేకుండా, అమానుషంగా అనుభవించడం - రేప్. ఇది పెద్ద నేరం, చట్ట విరుద్ధం. ఇది ఇట్లా వుంచండి. ఇక్కడ కోరిక అనేది మగవాడు, అయిష్టత అనేది స్త్రీ కోరిక అనేది సందర్భోచితంగా వుంటేనే దానికి రాణింపు వుంటుంది. నా మనస్సులో ప్రకృతి సహజమైన కోరిక వున్నది. నేను తీర్చుకుంటాను అంటే అది సహించరాని నేరమే అవుతుంది. అక్రమమైన కోరిక, అంటే మగవాని వాంఛ పశుత్వంవైపు పరుగిడుతున్నట్లే అవుతుంది. మగవాని పశుత్వానికి ఆడది బలి అయింది అంటారుగాని, ఆడదాని పశుత్వానికి మగవాడు బలి అయినాడు అని అనరు.

ఇక ప్రేమ - ప్రేమ - భగ్న హృదయం. ఈ స్థితిలో వచ్చిన అబ్బాయి, అమ్మాయి ప్రేమ సూత్రాల్ని మానసికంగా, హృదయానుగతంగా పాటించినా ఒక రకమైన మనోభీతి, అవ్యవస్థ వారిలో తెలీకుండానే కలుగుతుంది. ఈ స్థితికి వచ్చారంటే ఆ తప్పు ప్రేమది కానేకాదు, ఆ నేరం భీతిదే. మనస్సులో ఆ భీతి, భయం ఏర్పడినప్పుడు ఒకరి ప్రేమలోనుంచి మరొకరి ప్రేమ పారిపోతుంది. ప్రేమలో నుంచి ప్రేమపోతే మిగిలేది భగ్నహృదయం. ఎనాలసిస్ చేసి చెప్పాలంటే వీరిలో ప్రేమ లేక కాదు. ప్రేమను భయం డామినేట్ చేసింది. ప్రేమకు పట్టుకున్న ఈ భయం హార్ట్‌ఎటాక్ లాంటిది."

"ఈ భయం పోవటానికి ధైర్యం అనే ప్రోటీన్లు కావాలి. ధైర్యం కావాలంటే ఒకరికి మరొకరు నచ్చ చెప్పుకోవాలి. ఈ నచ్చ చెప్పుకోవడం హృదయాను గతమైనది. ఈ ట్రీట్‌మెంటు పేరు "లవర్స్ థెరపీ". ఈ ప్రేమ భయం అనే జబ్బు పేరు "లవర్స్ ట్రాంబోసిస్."

"ఇక ప్రేమ - ఇష్టత - అభావం, విరక్తి. ఇది కూడా "లవర్స్ ట్రాంబోసిస్" లాంటిదే. భగ్న హృదయపు వ్యాధి ముదిరితే అభావం, విరక్తి కలుగుతుంది. ఈ వ్యాధి పేరు "లవర్స్ జాండిస్" ఈ వ్యాధి ముదరటానికి కారణం పెద్దవాళ్ళ జోక్యం. ప్రేమకు ఈడొస్తుంది. కోరికలు గుసగుస లాడతాయి. ఊసులకూ, బాసలకూ కొత్త అందాలొస్తాయి. తరవాత జరగవలసింది పెళ్ళి. కారణాంతరాలవల్ల పెద్దలమాటకు విలువ పెరుగుతుంది. పెళ్ళికి పేచీ, భయం, ముదిరిపోటు "లవర్స్ జాండిస్" వచ్చింది కనుక ధైర్యం జారిపోయి అభావం, విరక్తిని ముందుకు నెడుతుంది. అప్పుడే ఆత్మహత్యలూ, మానసిక అల్లకల్లోలాలు. ఈ వ్యాధికి ట్రీట్‌మెంట్ స్నేహితుల అండదండలూ, రిజిస్ట్రార్ ఆఫీసులో పెళ్ళి. ఈ ట్రీట్‌మెంట్ పేరు "లవ్ మెటీరియలిస్టిక్ ఎండోస్కోపీ" "[LOVE MATERIALISTIC ENDOSCOPY]" అంటే మనస్సులోకి, హృదయాంతరాళంలోకి ధైర్య సాహసాన్ని ఇంజక్ట్ చేసి, ట్రీట్‌మెంట్ ఇవ్వటం, మీకు సందేహాలు ఉంటే అడగండి" అన్నదావిడ.

వరండాలో కుర్చీని కిటికీలో నుంచీ వాళ్ళంతా కనిపించేట్లుగా ఒక యాంగిల్‌లోకి లాక్కుని కూర్చున్నాను. ఆడపిల్లలూ, మగపిల్లలూ ఒకరి నొకరు చూసుకుని, చిరునవ్వుతో నోట్సు రాసుకుంటున్నారు. ఒకమ్మాయి లేచి నిల్చున్నది.

"మేడమ్, నా పేరు మాధవి. నాదొక చిన్న సందేహం. ప్రేమ నుంచీ పెళ్ళి వరకూ ప్రేమికులిద్దరూ వెళ్ళడానికి ఇన్ని అవరోధాలు వున్నాయి. వీటన్నింటినీ అధిరోహించి ఆ లవర్స్ మ్యారేజి చేసుకుంటున్నారు. కొన్ని కాపురాలు బెడిసి కొడుతున్నాయి. కారణం?" అన్నది. చాలా ఉత్తమమైన ప్రశ్న, పాతిక రూపాయిలు ప్రయిజు ఇవ్వతగిందే అనుకున్నాను—

మేడమ్ చిరునవ్వుతో చూసి, మౌనముద్రలోకి వెళ్ళిపోయి ఒక నిమిషం తరవాత ఇవతలకి వచ్చింది. "ప్రేమించి పెళ్ళి చేసుకున్న కాపురాలు బెడిసి కొట్టడానికి ముఖ్య కారణం ఆత్మన్యూనతా భావం."


అంటే

"భార్య ఉద్యోగం చేస్తుంటే ఆవిడ జీతం ఎక్కువ. భార్య చదువుకున్నదయితే ఆవిడ చదువు ఈ రెండు కారణాలవల్లా అయితే భార్యతో, ఎక్కువ సుపీరియారిటీ కాంప్లెక్స్ ఎక్కువగా ఉండడమే ప్రథమ కారణం.

ఇది కాక ప్రేమపరంగా అయితే ఆ భార్య చక్కనిదే, అందమైనదీ అయివుండాలి. నా అందాన్ని చూసి ప్రేమించాడు. నా మాటకే ఆధిక్యతా, విలువా వుండాలి అనే అభిజాత్యం ఆ భార్యలో తనకు తెలియకుండానే ప్రవేశిస్తుంది. ఈ జబ్బు పేరు "ఫెయిర్ సెక్స్ ఎగోయిజం." దీనికి సరయిన మందు లేదు.

ఇక భర్త తప్పులు.

సర్వ సాధారణంగా ప్రేమ - ఇష్టత కోరిక - పెళ్లి. ఈ ఈక్వేషన్‌లోనే ప్రేమ పెళ్ళిళ్ళు జరుగుతాయి. అందుచేత కట్నం సమస్య రాదు. కట్నం తీసుకోవడం కూడా జరగదు. కాని పెళ్ళయాక భార్య కూడా ఉద్యోగం చేస్తుంటే నాకు ప్రాబ్లం. ఉద్యోగం చెయ్యని భార్య అయితే, అతనిలోని పురుషత్వపు భావంమీద ఎప్పుడో ఒకప్పుడు "కట్నంపాము" కాటువేస్తుంది. భార్య ఎంత ప్రేమని ఖర్చుపెట్టినా, అతనికి గిట్టుబాటు కాదు. అతనిలో పెరిగే భావాల విలువ ముందు భార్య



ప్రేమ విలువ వెలవెలబోతుంది.''

''నేను కాబట్టి పైసాకట్నం లేకుండా నిన్ను పెళ్ళి చేసుకున్నాను. మరొకడయితేనా ఎన్నివేలు తీసుకునేవాడో'' అనే అభిజాత్యపు అభిప్రాయాన్ని చిన్న బాణంలా వదిలేస్తాడు. ఈ జబ్బు పేరు ''డ్యూయల్ ప్లే ఆఫ్ డొరీసిస్టం'' దీనికి కాన్ఫిడెన్షియల్ ట్రీట్‌మెంట్ కరెక్ట్‌గా పనిచేస్తుంది. ఆ చికిత్స ఎట్లా చెయ్యాలో ఆ భార్య అర్థం చేసుకుని చెయ్యాలి. రెండో వ్యక్తి జోక్యం పనికిరాదు'' అన్నదావిడ.

ఆ క్లాసు అయిపోయింది. ఆ తరవాత మరో పిరియడ్. తరవాత చూద్దాం అనుకున్నాను. ఇంట్లోకి వెళ్ళాను. పిల్లలిద్దరూ కాలేజీకి, స్కూలుకీ వెళ్ళిపోయారు. మా శ్రీమతి వంట చెయ్యకుండా బెడ్‌రూంలో కూర్చుని బ్రెడ్, జాంలో నంచుకుంటూ తింటూ, మాపెళ్ళినాటి ఫొటోని ఆల్బంచూస్తూ కూర్చున్నది.

నావైపు అలవోకగా, అర్థనిమీలిత నేత్రాలతో చూసి, నాకో ఫ్రై చేసిన బ్రెడ్డు ముక్క ఇచ్చింది.

''నక్షత్రనామ ధేయురాలా, ఈ పూట వంట మానేశావేం'' అన్నాను. బ్రెడ్డు ముక్క కొరికాను.

''ఫెయిర్‌సెక్స్ ఎగోయిజం'' అన్నది. కాస్త షాక్ తిన్నాను.

ఈ జబ్బుకు సరయిన మందులేదు అనేభావం ఆవిడగారి ముఖంలో ద్యోతకం అయింది.

''నాలో వున్న అందాన్నీ, యాక్టివ్‌నెస్‌నీ చూసి నన్ను ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. ఇప్పటికీ స్లిమ్ ఫెయిర్ అండ్ యాక్టివ్‌గానే వున్నాను. నాలో ఇప్పుడే ఫెయిర్ సెక్స్ ఎగోయిజం ప్రవేశించింది. నేను ఈ రోజున వంట చెయ్యను'' అన్నది మరోసారి నా వైపు కనుకొలకులో నుంచి జోరగా దోర ముదిరిన ప్రౌఢత్వపు చూపు చూస్తూ. ఈ సమయం మంచిది కాదనుకున్నాను.

మరో రెండు రోజులు గడిచిపోయాయి. నాకోసం కాకపోయినా పిల్లలకోసం అయినా చెయ్యాలి గనక వంట చేసింది.

భోజనాలయి పడకగదిలోకి, పదిగంటల పన్నెండు నిమిషాలకు ప్రవేశించాక, నక్షత్రనామధేయురాలు తనని తాను నఖశిఖ పర్యంతం చూసుకుని ''ఈ ఇరవైఏళ్ళ సంసార జీవితంలో చాలాగొప్ప కాస్ట్ పొరపాటు చేశాను'' అన్నది.

నా చూపు ప్రశ్నార్థకంగానే నిల్చిపోయింది. ''ఎ వైఫ్ ఆఫ్ బ్యూటీ ఈజ్ ఎ జాయ్ ఫరెవర్. బ్యూటిఫుల్ వైఫ్‌కి ఎక్స్‌ట్రా ఎగోయిజం వుండాలనే కోడ్ రూలు మన ఇంట్లో నెలకొల్పిన లవ్ ఇన్‌స్టిట్యూట్ వల్ల ఈనాడు గ్రహించగలిగాను. ''ప్చ్'' అని నిట్టూర్చింది శ్రీమతి.

నా జీవితానికి ఎసరు, సంసార జీవితాని అత్తేసరు ఈ విధంగా కలిగినందుకు కాస్త ఫెలయి, ఆవిడ మనఃక్లేశానికి మెల్టయి ఆవిడ చుబుకాన్ని పుచ్చుకుని, ''పొరబాటు జరిగినా, నీ మనస్సుకు తట్టకపోయినా, నువ్వు బ్యూటిఫుల్ వైఫ్‌వే కాదు, స్మార్ట్‌లెస్ ఉమన్‌వి. ఆ సృష్టికర్త నీకు అందమైన శరీరంతో పాటు, అహ్లాదకరమైన మనస్సును కూడా ఇచ్చాడు, నేను చాలా గొప్ప అదృష్టవంతుడినని నా పాత డైరీలో నువ్వు ప్రథమ బాలింతరాలుగా వున్న రోజుల్లో రాసుకున్నాను. ఈ అర్థ ముసలి వయస్సులో ఆ ఫెయిర్ సెక్స్ ఎగోయిజం'' లేకపోయినందువల్ల ఫరవాలేదు. యూ ఆర్ మై వైఫ్ ఆఫ్ బ్యూటీ ఇన్ ది నెక్స్ట్ బర్త్ ఆల్సో'' అని దగ్గరకు తీసుకున్నాను.

మరో రెండు రోజులు, శని, ఆదివారాలు గడిచినయి ఆలోచిస్తుంటే నాకు నవ్వుతోబాటు నాలో అంతర్లీనమైన కోరికలకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చినట్లయింది.

ఆనాటి సాయంత్రం పాఠాలు ప్రిన్సిపాల్ లీలాప్రసాద్ ప్రారంభించింది. అందమైన ప్రిన్సిపాల్‌గా అభివర్ణించతగిన వ్యక్తి. ఆవిడ చెప్పే పాఠాలు వినాలని నా యథాస్థానంలో ఈజీ ఛైర్లో పడుకున్నాను—

ఆవిడ పాఠం ప్రారంభించింది.

''మైడియర్ స్టూడెంట్స్, లవ్ అండ్ మైండ్ అంటే ప్రేమ, మనస్సు ఎప్పుడూ కూడా జంటకవులు, అంతేకాదు ప్రేమకు మనస్సు టి.వి. లాంటిది. కడుపులో లేనిది కావిలించుకుంటే వస్తుందా, అనే పూర్వకాలపు సామెతను ఆధునాతన ఆలోచనతో అవగాహన చేసుకోవాలి. గుండెలో పండిన ప్రేమ మనస్సు ముంగిట్లో, కోరికలనే రంగవల్లులు దిద్ది, మను సిగ్గు దొంతర్లతో, వలపు పూలు తలలో తురుముకుని,

దీపావళి శుభాకాంక్షలతో

పోస్టర్‌లు, మాగజైన్‌లు, కార్టన్‌లు, కాలెండర్‌లు,

ఇతర ప్రచార సామగ్రి మా ప్రత్యేకత

విజయవాడ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

వెంకటేశ్వరపురం, పోస్టాఫీస్ స్ట్రీట్, లబ్బీపేట,

విజయవాడ-520 010

అనునయపు గుమ్మాలు దాటి, మనస్సనే ఇంట్లోకి ప్రవేశించి, ఆ ఇంటిని తీర్చి దిద్దుకుంది. ఇలాంటి ప్రేమ, అనుభూతి పరమైన ఆలోచనలూ ఆ టి.వి. తెరమీద కనపడుతూ వుంటే, శరీరం ఉప్పొంగి, అభిరుచులు తియ్యగా ప్రేరేపిస్తూ వుంటే, ఎప్పుడెప్పుడు పెళ్ళి అవుతుందా అనే శుభఘడియ కోసం ఎదురు చూస్తూ వుంటారు ప్రేమికులు.

ప్రతివారూ జీవితంలో ఒక్క విషయాన్ని గమనించాలి. ప్రేమ విషయంలో వైవాహిక జీవితం విషయంలో మనల్ని నడిపించే దివ్యమైన శక్తి ఒకటి వున్నది. అదేమిటో మీరు చెప్పండి'' అన్నదావిడ.

''రొమాన్స్'' అన్నారు కొందరు.

''సెక్సోన్నత భావాలు'' అన్నాడొక గడుగ్గాయి.

''స్టైల్ అండ్ సెక్స్'' అన్నదొక అమ్మాయి.

''బ్యూటీని బ్యూటిఫుల్‌గా చూపించడం'' అన్నదొక చలాకీ పిల్ల.

మిగిలినవారు మాట్లాడలేదు—

''నేను చెప్తాను. మీరు చెప్పినవి ఒరిజనల్ లవ్‌కి సప్లిమెంట్ చేసేవి. మమతానురాగాన్ని మాటల రూపంలో పొందికగా ప్రదర్శించాలి.

ఏమే, హాసేయ్, నిన్నే పిలిచేది, నీకే చెప్పేది, చెప్పేది విను, మొద్దూ వినపట్టంలేదా, ఇట్లాంటి మాటల్లో కోపం ధ్వనించకపోయినా, సర్వసామాన్యంగా వున్నా భర్త ఈ మాటలు వాడడం తగ్గించాలి.

''గివ్ లవ్ అండ్ టేక్ లవ్'' అనే భావానికి ప్రాతినిధ్యం ఇవ్వాలి.

అట్లాగే భార్య వాడకూడని పదాలూ కొన్ని వున్నాయి.

ఓయ్ మిమ్మల్నే, వినపట్టంలేదు, ఓసారి ఇట్లా రండి, మీకు సిగరెట్టూ, పేపరూ వుంటే చాలు, నాగోడు కాస్త వినిపించుకోండి, మహాప్రభో మీకో నమస్కారం— ఇట్లాంటి మాటల్లోనూ విసుగు ధ్వనిస్తుంది కనుక భార్య ఈ మాటల్ని మనస్సులోకి రానివ్వకూడదు. కొంత మంది ''నా బొంద, నీ బొంద, నీ శ్రాద్ధం, ఇట్లా తగలెయ్యండి, ఇట్లా తగలడు, అనే మాటలూ మాట్లాడుతూ వుంటారు. ఈ మాటల్ని పూర్తిగా తగ్గించుకోవాలి.

''చూడండి, ప్లీజ్, సాయంత్రం ఆఫీసు నుంచీ వచ్చేటప్పుడు, బియ్యం నిండుకున్నాయి గాని తెస్తారు కదూ'' అని స్మైలింగ్ ఫేస్‌తో స్వీట్ టోన్‌తో చెపితే ఎంత హాయిగా ఆ భర్త ఫీలవుతాడో ఆలోచించండి.

''అదే విధంగా భర్త కూడా మేడమ్, పర్చేజెస్ ఏవన్నా వుంటే చెప్పు, సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చేటప్పుడు తెస్తాను, షాపింగ్‌కి నువ్వూ వస్తే బావుంటుంది సరోజా'' ఇట్లా ఈ మాటల్లో, మాటల పొందికలో స్వీట్నెస్ దానంతట అదే కలిగి అనురాగ, ఆప్యాయ భావాలతో ఆ భార్యా భర్తలు ప్రేమైక జీవితాన్ని గడుపుతారు. మాటల్లోని మధురమే ఆశక్తి—

సాధారణంగా కొన్ని మూలసూత్రాలకు పాజిటివ్, నెగెటివ్‌లు కావాలి. కాని ప్రేమకు కావలసింది పాజిటివ్ - పాజిటివ్'' అన్నది.

నేనూ వింటూ పడుకుంటే శ్రీమతి ''ప్లీజ్ కమిన్'' అన్నది. మాటలో స్వీట్‌నెస్ లేదు. కాస్త షుమారు వేడిగా వున్నది. ఇంట్లోకి వెళ్ళాను. వేళకాని వేళలో కాఫీ ఇచ్చింది. తాగాను ''మేడమ్, మన ఈ కింగ్‌డమ్‌కి నువ్వే మహారాణివి ఆజ్ఞ ఇవ్వండి అన్నాను. ఎంతో నమ్రతగా.

''ప్లీజ్ హియర్ మీ, నన్ను మీరూ, తమరు, అనక్కర్లేదు. ఆజ్ఞ, అనుజ్ఞ అక్కర్లేదు, ఎవైఫ్ ఈజ్ ఎ వైఫ్ బట్ నాట్ ఎక్వీన్'' అన్నది కాస్త హుందాతనంతో అలవోకను రంగరించి.

''ఎస్ మేడమ్ ఏం కావాలి, బజారుపని ఏదీ లేదనుకుంటాను'' స్వరం కాస్త తియ్యగానే వున్నట్లు ఫీలయ్యాను.

''ఈజీ ఛైర్లో కూర్చుని శ్రద్ధగా పాఠాలు వింటు న్నారు. ఇనిస్టిట్యూట్‌లో విద్యార్థిగా చేర్తారా'' మాటవెనక నవ్వు బుగ్గల్లో దాచుకున్నది.

''అందుక్కాదు, పాతకాలపు ప్రేమకీ, ఈనాటి ప్రేమకీ తేడా ఏమిటో బేరీజు వేసుకుంటున్నాను.

'ఆనాటి ఈ ప్రేమ ఏనాటిదో

తొలినాడే తెలిసింది రుచిలేదని''

''అని పాటలు పాడుకుందామని అనుకుంటు న్నాను'' అన్నాను.

శ్రీమతి పొట్ట చేత్తో పట్టుకుని ఫక్‌మని నవ్వింది. నేనూ నవ్వకపోతే, అనురాగం, ఆప్యాయత వుండడం లేదనే రిమార్కు వస్తుందేమోనని నవ్వేశాను.

''వరండాలో కూర్చుని పాఠాలు వింటుంటేనే సినిమా ఫక్కీలో పాటలు పుట్టుకొస్తున్నాయి. క్లాసులో కూర్చుని వింటే, కోర్సు పూర్తయ్యే సరికి నేను వేయించుకున్న ట్యూబెక్టమీ......'' అర్థోక్తిలో ఆపి, నవ్వుని కాస్త తమాయించుకుని అసలు విషయాని కొచ్చింది.

''నేను కూడా ఓ క్లాస్ తీసుకుంటానని ప్రిన్సిపాల్‌ని అడుగుతను, శ్రీవారూ పర్మిషన్ ఇప్పించండి '' అన్నది.

''బోధనా విషయం''



''ప్రేమలేఖలు''

నా మనస్సు గతంలోకి వెళ్ళి రివ్వున తిరిగి వచ్చింది. పర్మిషన్ ఇచ్చేశాను.

ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ కూడా వప్పుకున్నారు. నా నక్షత్ర నామధేయురాలు క్లాస్‌లో పాఠం చెపుతున్నది.

''మైడియర్ స్టూడెంట్స్ ఆఫ్ దిస్ ఇనిస్టిట్యూట్, ఆడపిల్లలకయినా, మగపిల్లలకయినా మనస్సు అనేది కూడా ఒక ఇన్‌స్టిట్యూట్ లాంటిదే. ది కోడ్ ఆఫ్ లవ్స్ లాంగ్వేజ్ అంటే ప్రేమ భాష ఇందులో నిక్షిప్తమై వుంటుంది. పేపరు చదవకపోయినా, రేడియోలు విని వార్తలు తెల్సుకున్నట్లు, ఈ ప్రేమ భాషను పఠనం చెయ్యకపోయినా, వయస్సు వికసించటంవల్ల ప్రేమ కలగటం శరీరక ధర్మం. జీవితంలో యువత, అంటే కాబోయే భార్యభర్తలు మనఃక్షోభలు లేని సంసార జీవితం గడపాలంటే ఈ వయస్సువల్ల కలిగే ధార్మిక ప్రేమ చాలదు. పాలిష్డ్, అప్టుడేట్, అన్బరబుల్, ప్రేమకావాలి. ఈ ప్రేమ భాషను వృద్ధి చేసుకుని తద్వారా జీవిత భాగస్వామిని ఎన్నుకుని, నిత్యనూతన దాంపత్య జీవితాన్ని గడపాలంటే ప్రేమలేఖలు రాయటం నేర్చుకోవటం చాలా అవసరం ''కమిటెడ్ క్రూయలిటీ కన్న లిమిటెడ్ లవ్'' చాలా శ్రేయస్కరం.

ప్రేమలేఖల్లో ముఖ్యంగా రెండురకాలు వున్నాయి. తన స్వార్థాన్ని సూచించేవి. ప్రేమించిన వ్యక్తిని గౌరవించేవి. ఉదాహరణకి:—

ప్రియమైన జ్యోతీ,

మనం మాట్లాడుకుని 36 గంటలు దాటి 37వ గంట ప్రారంభం అయింది. ఈ 37 గంటల్లో 37 సంవత్సరాలు దాటినట్లుగా, ఒక యుగం గడిచినట్లుగా బాధపడుతున్నాను. మనస్సు, శరీరం, వాంఛ, కోరికా అన్నీ ఎన్నో భావాలతో నిన్ను కోరుతున్నాయి. నీ పక్కన కూర్చొని, చెంపకు చెంప ఆనించి, నిన్ను నాలో ఐక్యం చేసుకోవాలనే తపన.

జ్యూలీ, జాలీగా నిన్నూ, నీ ఎఱ్ఱని అధరాలనూ మాస్తూ, క్షణం కూడా ఓపలేక నిన్ను ముద్దులతో ముంచెత్తే నేను 37 గంటలు తడబడే కోరికతో నీ ఎడబాటుని సహిస్తున్నా నంటే, నిజంగా కర్మఅంటే ఇదేనేమో!

జ్యూలీ నీవంపు సొంపులు చూసి, అందాన్ని ఆస్వాదించి, అనుభవించాలనే కోరికతో నీకు బందీని అయినాను. కళ్ళుమూసుకుని మనస్సుతో నిన్ను నఖశిఖ పర్యంతమూ చూస్తుంటేనే నా తనువు పులకించి నీ గాఢమైన పరిష్వంగం కోసం, వళ్ళంతా కళ్ళు చేసుకుని చూస్తున్నది. నువ్వు కనపడితే కసికసిగా నీ అధరాల్ని......

"ఇటువంటి ప్రేమలేఖలో ఎంతో స్వార్థం వున్నది. అతను ఎంతవరకూ అభిలషించేదే, కోరుకునేదే, ఆ అమ్మాయి పొందు—

ఇలాంటి లవ్ లెటర్స్ ఎన్నో. ఈ రకమైన రాతల్లో మోసానికి చోటున్నది—

ప్రేమలేఖలో చూపించ వలసిందీ, మనస్సును ఆకట్టుకోవలసింది నిష్కళంక నిస్వార్థ, నిష్కల్మషమైన ప్రేమకాని వాంఛకాదు.

జ్యూలీ,

జీవితం ఎప్పుడూ ఒడుదుడుకులతోనే వుంటు ందిగాని, వడ్డించిన వెండికంచపు భోజనం మాదిరి వుండదు. మనం పరస్పరం ఒకరి నొకరు అర్థంచేసుకుని ప్రేమించుకున్నా, ప్రేమ ఒక్కటే జీవితాన్ని నడిపించలేదు. ఆవిధంగా అనుకుంటే దాని వెనక స్వార్థం పొంచి వున్నదనే విషయం మనకు తెలియదుక్షి

జ్యూలీ, మనం మాట్లాడుకుని 37 గంటలే. అయినా, 37 సంవత్సరాలుగా భావించినా, అది ప్రేమికులకు సహజమైన అనుభూతి. మనిద్దరం భార్యాభర్తలం కావాలంటే కాఫీని సిప్ చేసినట్లు ప్రేమను సిప్ చేద్దామనుకుంటే చాలదు. ప్రేమ ఎప్పుడూ మనస్సునీ, వయస్సునీ తొందర చేస్తుందేగాని, భవిష్యత్తుని తీర్చిదిద్దలేదు. దానికి కావలసింది సదవగాహన, సహనం, కలుపుగోలుతనం ఇచ్చిపుచ్చుకునే గౌరవ ప్రదమైన అభిప్రాయాలు.

ప్రేమ అనేది ఎప్పుడూ అవసరాన్ని అంటి పెటు ్టకుని వుంటుంది. గౌరవం, ఆప్యాయత, మమత, అనురాగం మనిషిని నిలబెట్టే నాలుగు మూలస్తంభాలు. ఈ పిరస్థితి భార్యాభర్తలు వచ్చినప్పుడు వారనుభవించేది నిజమైన నిస్వార్థమైన ప్రేమ.

నాకు కావలసింది ఇలాంటి ప్రేమగాని, వయస్సును బట్టి కలిగే యవ్వనపు పొంగులోని ప్రేమకాదు—

ఏమంటావు, జ్యూలీ......

"ఈ ప్రేమలేఖకీ, ఆ ప్రేమలేఖకీ వున్న తేడా చూడండి" అన్నది నా శ్రీమతి.

స్టూడెంట్స్ అందరూ చప్పట్లు చరిచారు. నా కళ్ళు ఆనంద బాష్పాలతో చమర్చాయి.

"మేడమ్ ఓచిన్న రిక్వెస్ట్" అన్నదొక అమ్మాయి.

"ఏమిటది?"

"క్రితంసారి మేడమ్‌గారు కొన్ని ఈక్వేషన్స్ చెప్పారు. వాటిల్లో కొన్ని మిగిలనాయి. వాటిని గురించి రేపటి క్లాసులో మీరే చెప్పాలి."

ఇష్టత - ప్రేమ - పిరికితనం.

ప్రేమ ప్రేమ - ధృఢనిర్ణయం.

ప్రేమ ఇష్టత కోరిక - పెళ్ళి.

ప్రేమ కోరిక - ఇష్టత - పెద్దవాళ్లఇష్టం.

ప్రేమ - భయం - ఇష్టత - ప్రేమలేఖలు.

ప్రేమ - ఇష్టత భయం - భగ్నప్రేమ.

అందరూ అట్లాగే అడిగారు. శ్రీమతి తప్పుకున్నది—

మూడోరోజున క్లాసులో మా శ్రీమతి పాఠం చెప్పింది.

"మైడియర్ స్టూడెంట్స్, ప్రేమను గురించి కొన్ని విషయాలు మాత్రం తెల్సుకున్నారు. వినవలసిన విషయాలు చాలా వున్నాయి. సెక్స్ అనేది ప్రేమలో ఒకభాగం. కాని ప్రేమ సెక్స్‌లో ఒక భాగం కాదు. ఈతేడాని మీరు గమనించాలి. ఈక్వేషన్స్ గురించి చెప్తాను.

ఇష్టత - ప్రేమ - పిరికితనం.

నిర్థిపిరికితనమే కాదు, బుద్ధిహీనత కూడా. ప్రేమించుకున్నారు, జీవిత భాగస్వాములు కావటానికి ఇష్టపడ్డారు. మనస్సును ఆక్రమించుకున్న ప్రేమ, పరిస్థితుల పంజరంలో చిక్కి, ఇష్టత మంచి తప్పుకున్నది. కారణం ధృఢమైన మనస్సు లేకపోవటం వల్ల, ప్రేమ పర్యవసానం మీద సరయిన అవగాహన లేకపోవటంచేత. వీరు పిరికివారు, బుద్ధి లేనివారు.

ప్రేమ ప్రేమ - ధృడనిర్ణయం.

ప్రేమను ప్రేమతో హెచ్చవేయటం అంటే మనస్త త్వాన్ని ఆకళింపు చేసుకున్న తిరుగులేని నిర్ణయం. వాళ్ళు వీక్‌మైండెడ్ ప్రేమికులు కారు.

ప్రేమ ఇష్టత కోరిక పెళ్ళి

ఇదిచాలా సింపుల్ ఈక్వేషన్. ఆరోగ్యమైన ప్రేమకు పర్యవసానం పెళ్ళి.

ప్రేమ - కోరిక ఇష్ట త - పెద్దవాళ్ళ ఇష్టం.

ఈ ఈక్వేషన్ పరిధిలోకి వచ్చే ప్రేమికులు చాలామంది వుంటారు. వారిలో ప్రేమ అంతర్గతమై వుంటుంది. సందర్భాన్ని బట్టి బహిర్గతం చేస్తారు.ఒక ఇంటివారు కావాలనే కోరిక కూడా వుంటుంది. కాని పెద్దవాళ్ళు దగ్గర ఆ ప్రస్తావన తెచ్చి వాళ్ళు కస్సుమనగానే కోరిక పారిపోతుంది. ఇక ఇష్ట పడక మనసుతో కష్టపడుతున్న భావాలతో, కోరికతో సమస్యని పెద్దల నిర్ణయానికి వదిలేస్తారు. గోడమీద పిల్లి మాదిరి గోడ మీద ప్రేమ. ఇది ఆర్థిక పరిస్థితుల్లో చిక్కుకున్న ప్రేమ.

ప్రేమ - భయం - ఇష్టత - ప్రేమలేఖలు.


ఈ ఈక్వేషన్‌కి సొల్యేషన్ ప్రేమలేఖలు అన్నారు. ఈ ప్రేమికులు రాసుకునే ప్రేమలేఖల్లో విషాదం ఇమిడి వున్నది. ప్రేమలో కొంతదూరం, ప్రయాణం చేశాక ప్రేమను నడిదారిలో భయం కాటేస్తుంది. భయానికి కారణం పిరికి మనస్తత్వం. ఈ స్థితిలోకి వచ్చాక వాళ్ళు రాసుకునేవి, విషాద ప్రేమ లేఖలు. వాళ్ళు కాస్త ధైర్యం తెచ్చుకుని పెళ్ళి చేసుకున్నా, తీరని వ్యధ వాళ్ళని వెంటాడుతునే వుంటుంది.

ఈ పరిస్థితికి కూడా కారణం పెద్దల మనస్తత్వం, ఆర్థిక పరిస్థితి.

ప్రేమ - ఇష్టత భయం - భగ్నప్రేమ.

ప్రేమ విఫలమైందని చెప్పటానికై ఇది క్లైమాక్స్ ఈక్వేషన్. ఇక్కడ భయం అంటే కొన్నిరకాల పరిస్థితులు, అంటే ఆర్థిక పరిస్థితి, కట్నం, కులం, పెద్దల చాంధస భావాలు మొదలైనవి. వీటిని గురించి ఆలోచన, అవగాహన లేకుండా ప్రేమలో పడతారు. ఆ తప్పు ప్రేమది కాదు, ఆ నేరం ప్రేమది కాదు, పరిస్తితుల్ని అర్థం చేసుకుని, వాటిని తమక అనుకూలంగా తమవైపుకు తిప్పకుని, తమ ప్రేమ పటిష్టమైనది అని నిరూపించుకునే మెంటల్ స్టెబిలిటీ, ధృఢనిర్ణయం ఆ ప్రేమికుల్లో లేకపోవడంచేతనే ప్రేమ భగ్నమై పోతున్నది, ఆత్మహత్యకూ పురికొల్పుతున్నది.

ప్రేమ కాఫీ, టీలు కాదు. తాగి తృప్తి పడటానికి. నూరేళ్ళ దాంపత్య జీవితానికి శుభాన్ని, శోభనూ



## కొయ్య కాలు

రోజూ అవే అంకెల మీద
తిరిగిన అంకెల మీదే
తిరుగుతున్న గడియారంలోని
ముల్లుల్లా
ఈ రోడ్ల మీద నా కొయ్యకాలు
టక్... టక్... టక్...
నగరం రద్దీలో
నేను కాలు పోగొట్టుకోక మునుపే
ఏ అడవో
ఈ చెట్టును పోగొట్టుకుంది.
అడవి అడవంతా
వసంతోత్సవంతో నృత్యం చేస్తుంటే
కుష్టురోగపు భర్తను
నెత్తిన మోస్తున్న
పతివ్రతలా
నా కొయ్యకాలు
నన్ను కావలించుకునే వుంది.
చెవిటిదీ మూగదీ అవిటిదీ
అని తెలియక
పత్రికల్లో
రోడ్లు ఏవేవో చెప్తుంటాయి.

అందమైన కవిత్వం మధ్య
తెల్ల మచ్చల గురించి
నల్ల వెంట్రుకల గ్యారంటీ గురించి
నరాల బలహీనతల గురించీ
అసహ్యమైన ప్రకటనల్లా
అందమైన రోడ్ల మీద
నా కొయ్యకాలు వికృతంగా
కొందరిని భయపెడుతూ
కొందరి జాలినీ, సానుభూతినీ
పొందుతూ...

అర్ధరాత్రి
కోర్కెలతో బరువెక్కిన
నా దేహాన్ని
'ఆ కాసేపూ' భరించి
నన్ను తేలికపరచే నా భార్య కంటే
పగలంతా
విసుగూ విరామం లేకుండా
నన్ను మోసే కొయ్యకాలే
గొప్పదనిపిస్తుంది ఒక్కోప్పుడు.
నేను చచ్చేలోగా
నా కొయ్యకాలు చిగురిస్తే
నన్ను నేను తలకిందులుగా పాతు
కుంటాను.

అడవుల్లోని కలపంతా
జైళ్ళకోసం, తుపాకీల కోసం
ఖర్చయిపోతున్న
నా దేశంలో
కనీసం నువ్వయినా
నాలాంటి కాళ్ళు లేనివాళ్ళకోసం
కొయ్యను ఉత్పత్తి చెయ్యమని
నా కొయ్యకాలును ప్రార్థిస్తాను.
లేకపోతే—
శ్మశానంలో చితిమంటల మీద
నా దేహాన్ని కట్టెలు
పూర్తిగా కాల్చలేకపోయినప్పుడు
నా కొయ్యకాలే
కృతజ్ఞతతో
మిగిలిన నా దేహాన్ని
గుప్పెడు బూడిద చేసి
ఋణం తీర్చుకొంటుంది.

—శిఖామణి

తెచ్చిపెట్టే వరం" అన్నది.

ఆనాటికి ఆ క్లాసు పూర్తయింది. స్టూడెంట్స్ శ్రద్ధగానే విన్నట్లు అర్థం చేసుకున్నాను.

మర్నాడు ఉదయం కాఫీ తాగుతూ అన్నాను. "ప్రేమను గురించీ, ప్రేమ ఈక్వేషన్స్‌ను గురించీ, ప్రేమలేఖల్ని గురించీ పాఠాలు చెపుతున్నావు. ఇది జీవితానుభవమా, జీవితం నేర్పిన పాఠమా నక్షత్ర నామధేయురాలా."

ఒక్క నిమిషం ఆవిడ మాట్లాడలేదు. కోపం అనుకున్నాను, కాని కారణం కనిపించలేదు. "మై డియర్ శ్రీవారూ, పాతకాలంలో వంట కట్టెల పొయ్యిమీద చేసేవారు. ఆనాడు పులుసు రాచ్చిప్పలో కాచేవారు. ఆ తరవాత బొగ్గుల కుంపటి, తరవాత కిర్సినాయిలు స్టవ్, ఈనాడు గ్యాస్ స్టవ్, మరో నాలుగేళ్ళు పోతే సోలార్ సిస్టంలో కూడా విరివిగా స్టవ్‌లు వస్తాయి. ఏంచేసినా, ఎంతేచసినా దానిపేరు వంట చెయ్యటం. వచ్చిందల్లా చేసే విధానంలో మార్పు, తినే నోరూ, రుచి తెలుసు కునే నాలుక, అరుగుదల అయ్యే జీర్ణకోశమూ ఒకటే.

అట్లాగే ప్రేమ. ఇది స్త్రీపురుషుల మధ్యవుండ వలసిన మానసిక, శారీరక, బాంధవ్య బంధము. కాని కాలానుసారంగా, పరిస్థితుల మార్పు, ప్రభావం వల్ల ప్రేమ స్వరూపంలో, ఆచరణలో, కోరికల్లో చాలా మార్పులు వస్తున్నాయి. మంచిని ఆహ్వానించి, చెడును వదిలిపెట్టమని ఈనాటి వివిధ మనస్తత్వాలు గల యువతీ యువకులకు నచ్చచెప్పవలసిన బాధ్యత మన బోటి పెద్దవాళ్లది" అని ఆనందభాష్పాల్ని రాలుస్తూ నా వైపు చూసింది మా అనూరాధ... "లవ్ ఇజ్ ఇని స్టిట్యూట్" అనే మాట సువర్ణాక్షరాలతో నా మనో ఫలకం మీద మెరిసింది............

★

